RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 100 | మే 02 శనివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 100 | May 01 Saturday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


రోడ్డు టెండర్లలో 'ఎక్సెస్' గోల్మాల్: హరీష్‌రావు సంచలన ఆరోపణలు 2

# 'హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026' విడుదల

## అధికారులకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం



**హైదరాబాద్ జనసంఘర్షణ** : తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పుల నుంచి ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఈ మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలో 20 కీలక శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జూన్ 15 వరకు ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ (×వీణ) హెచ్చరించిన నేపథ్యంలో, 'తెలంగాణ స్టేట్ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026'ను ఈ సందర్భంగా మంత్రి విడుదల చేశారు.

రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి తాగునీటి కొరత తలెత్తకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నీటి సరఫరాలో సాంకేతిక సమస్యలు ఎదురైతే, మోటార్లు కాలిపోయిన 24 గంటల్లోనే మరమ్మతులు పూర్తిచేసి నీటిని అందించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో నీటి డిమాండ్‌కు అనుగుణంగా, రోజుకు 14 గంటల పాటు ఫిల్లింగ్ చేస్తూ, 15 వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉండే నల్గొండ, మంచిర్యాల, సూర్యాపేట, పెద్దపల్లి, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మహబూబాబాద్ జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లోని పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా, అక్కడ ఎన్డీఆర్ఎఫ్ పోలీస్ రెవెన్యూ శాఖల సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం - రక్షణ చర్యలు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎవరైనా దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోతే, మానవతా దృక్పథంతో వ్యవహరించి తక్షణమే ఎక్స్-గ్రేషియా

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ నూతన డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతల స్వీకరణ

## నేర నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యం



**హైదరాబాద్ జనసంఘర్షణ :**
తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టరీ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. కార్యాలయ ప్రాంగణంలో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, వేద పండితుల ఆశీర్వచనాలతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీసులకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పటిష్టం

➤ మిగతా 2వ పేజిలో..

# వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరల మోత

## 19 కేజీల సిలిండర్‌పై రూ.993 పెంపు - హోటల్ రంగానికి భారీ షాక్




**న్యూఢిల్లీ జనసంఘర్షణ :**
పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు మరియు అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన కొరత ప్రభావం భారతీయ వినియోగదారులపై పడింది. వాణిజ్య అవసరాల కోసం వినియోగించే 19 కేజీల ఎల్‌పీజీ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ. 993 మేర పెంచింది. ఈ నిర్ణయంతో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, మరియు బేకరీల నిర్వాహకులు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కోవాల్సి వస్తోంది. వివిధ నగరాల్లో కొత్త ధరల వివరాలు:ఈ పెంపుతో ప్రధాన నగరాల్లో ꠸ ˇమర్షియల్ సిలిండర్ హైదరాబాద్: రూ. 3,315
ఢిల్లీ: రూ. 3,071 (గతంలో రూ. 2,078.50)
ముంబై: రూ. 3,024 (గతంలో రూ. 2,031)
5 కిలోల సిలిండర్: రూ. 914.50
అంతర్జాతీయంగా ముడిచమురు ధరల పెరుగుదల, సరఫరా గొలుసులో అంతరాయాలు మరియు పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా ఇంధన

➤ మిగతా 2వ పేజిలో..

# శంషాబాద్ ఓఆర్ఆర్‌పై విషాదం

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు.. ఆరుగురు దుర్మరణం



**హైదరాబాద్ జనసంఘర్షణ :**
శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు పై శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. ఆగి ఉన్న లారీని అతివేగంతో దూసుకొచ్చిన కారు బలంగా ఢీకొనడంతో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది.

పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్-16 వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. కారు వేగంగా వచ్చి లారీ వెనుక భాగంలోకి దూసుకెళ్లడంతో, కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారు లారీలో ఇరుక్కుపోవడంతో మృతదేహాలను బయటకు తీయడానికి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు భారీ యంత్రాల సహాయంతో కారును కత్తిరించి, మృతదేహాలను వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో మొత్తం ఏడుగురు ప్రయాణిస్తున్నారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారని, వీరు సిరిసిల్లకు చెందినవారని, ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారని పోలీసులు గుర్తించారు. వీరంతా యాదగిరిగుట్టను దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో ఇద్దరు

➤ మిగతా 2వ పేజిలో..

# పైలట్ల విశ్రాంతి నిబంధనల అమలులో జాప్యం

### డీజీసీఏ వైఖరిపై ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ తీవ్ర అసహనం

**న్యూఢిల్లీ, మే 1 జనసంఘర్షణ**
విమానయాన రంగంలో పైలట్ల ఆరోగ్యం మరియు విమాన ప్రయాణ భద్రతపై ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్లకు తగిన విశ్రాంతి కల్పించేందుకు ఉద్దేశించిన 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్' (ఎఫ్‌డీటీఎల్) నిబంధనలను అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యంపై అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. విధుల్లో ఉన్న సమయంలోనే ఇటీవల పలువురు పైలట్లు తీవ్ర అనారోగ్యానికి గురవ్వడం, మరికొందరు ప్రాణాలు కోల్పోవడం వంటి

➤ మిగతా 2వ పేజిలో..

# 15 పోలింగ్ బూత్‌లలో నేడు రీపోలింగ్

### - ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలను తోసిపుచ్చిన ఈసీ

**న్యూఢిల్లీ జనసంఘర్షణ :**
పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో కొన్ని ప్రాంతాల్లో చోటుచేసుకున్న అవకతవకల ఫిర్యాదులపై భారత ఎన్నికల సంఘం స్పందించింది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని రెండు నియోజకవర్గాల్లోని మొత్తం 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకుంది. మగ్రహత్ పశ్చిమ్ నియోజకవర్గంలోని 11 బూత్‌లు, డైమండ్ హార్బర్ నియోజకవర్గంలోని 4 బూత్‌లలో మే 2 (శనివారం) ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రీపోలింగ్ జరుగుతుందని ఎన్నికల కమిషన్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. గత నెల 29న జరిగిన పోలింగ్‌కు సంబంధించి

➤ మిగతా 2వ పేజిలో..

## ‘హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026’ విడుదల

**మొదటిపేజీ తరువాయి..** అందజేయాలి. అలాగే, ప్రమాదాల నివేదికలను 15 రోజుల్లోగా ప్రభుత్వానికి సమర్పించాలి.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి. ఆసుపత్రుల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి. కార్మికుల భద్రత: ఎండలో పనిచేసే కార్మికుల కోసం రొటేషన్ పద్ధతిని అమలు చేయాలి. రెండు బృందాలుగా విడగొట్టి, గంట లేదా రెండు గంటలకోసారి విశ్రాంతి ఇచ్చేలా పరిశ్రమలకు ఆదేశాలు జారీ చేయాలి. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రజల కోసం షెల్టర్లు ఏర్పాటు చేయాలి. వడగాల్పుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ఎండలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు మరియు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఓఆర్ఆర్‌పై విషాదం

**మొదటిపేజీ తరువాయి..** చిన్నారులు కూడా ఉన్నారు. ఆ కుటుంబంలో జరిగిన ఈ అకాల మరణాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, కారు నెంబర్ ఆధారంగా బాధితుల పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం సమీపంలోని ఆస్పత్రికి తరలించి, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## తెలంగాణ నూతన డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతల స్వీకరణ

**మొదటిపేజీ తరువాయి..** చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నేరస్తులు కొత్త సాంకేతికతను వాడుతున్నారని, దానికి దీటుగా పోలీసులు కూడా అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి నేరాలను అదుపు చేయాలని దిశానిర్దేశం చేశారు. నేర దర్యాప్తులో సాంకేతికతతో పాటు, క్షేత్రస్థాయిలో దొరికే ఆధారాలతో కేసులు ఛేదించే పాతకాలపు పద్ధతులను కూడా మళ్లీ బలోపేతం చేయాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు డీజీపీ తెలిపారు. దీని నిర్మూలనకు ‘ఈగిల్’ పోలీసు బృందం, ప్రత్యేక నార్కోటిక్స్ సెల్స్‌ను బలోపేతం చేయనున్నామని, దీనికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. అలాగే మహిళా భద్రత, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని చెప్పారు. ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ‘ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో’ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

ప్రస్తుతం సిట్ విచారణలో ఉన్న ఫోన్ ట్యాపింగ్ కేసు చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ వెల్లడించారు. తాను గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే ఈ కేసుపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని, త్వరలోనే దీనిపై సమీక్ష నిర్వహించి తుది ఛార్జిషీట్ దాఖలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో పోలీసు శాఖ అప్రమత్తతను మరింత పెంచుతామని ఆయన తెలిపారు.

పోలీసు వ్యవస్థలో మార్పులు

శాంతిభద్రతల సమస్యలు తలెత్తకముందే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. సైబర్ నేరాల నియంత్రణలో జిల్లా ఎస్పీల పాత్ర కీలకం కావాలని సూచించారు. పోలీస్ శాఖలో ఖాళీల భర్తీపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని, రిక్రూట్‌మెంట్ మరియు ట్రైనింగ్ పద్ధతుల్లో అవసరమైన మార్పులు తెస్తామని తెలిపారు. అధికారులు సంప్రదాయాలు, మర్యాదలు పాటిస్తూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. గోవధ వంటి సున్నితమైన విషయాల్లో ప్రైవేటు వ్యక్తులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, దీనిపై పోలీసులే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

సీవీ ఆనంద్ ప్రస్థానం

1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్, సుదీర్ఘ అనుభవం కలిగిన అధికారి. 2013-2016 మధ్య సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా, ఆ తర్వాత హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన, 2028 జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.

## మేడే రోజు కూడా బుద్ధిలేని మాటలేనా

### సందర్భోచితంగా మాట్లాడడం నేర్చుకో

### కెటిఆర్‌పై అద్దంకి దయాకర్ విమర్శలు

**హైదరాబాద్, మే1 :** మేడే రోజు కేటీఆర్ బుద్ధిలేని మాటలు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మేడే రోజు కేటీఆర్ బుద్ధిలేని మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సందర్భానుసారంగా మాట్లాడటం కేటీఆర్ నేర్చుకోవాలని హితవుపలికారు. మేడే రోజు కార్మికులు, వారి సంక్షేమం గురించి మాట్లాడాలన్నారు. మూడేళ్లయినా ముఖ్యమంత్రి పని చేయడం లేదని కేటీఆర్ అంటున్నారని.. పదేళ్లు పని చేయని సీఎంను ఏమనాలని ప్రశ్నించారు. కేవలం సీఎంపై విమర్శలతోనే పార్టీని నెట్టుకురావాలని అనుకోవడం దౌర్భాగ్యమన్నారు. కార్మికుల కోసం ఏం చట్టాలు చేశామో కూడా కేటీఆర్‌కు తెలియదన్నారు. గిగ్ వర్కర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిన విషయం తెలియదా అని దయాకర్ ప్రశ్నించారు. పదేళ్లలో కార్మిక చట్టాలు, సంక్షేమం గురించి మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ ఎలా స్పందించారో అందరికి తెలుసన్నారు. సీఎంపై హాట్ కామెంట్స్‌తో నిరంతరం మీడియాలో ఉండాలన్న తపన తప్పితే కేటీఆర్‌కు ఇంకో పని లేదని విమర్శించారు.

# వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరల మోత

**మొదటిపేజీ తరువాయి..** దిగుమతులు ఇబ్బందికరంగా మారాయి. ఫిబ్రవరి 28 నుంచి జరిగిన పరిణామాలను పరిశీలిస్తే, ఇది మూడవసారి ధరల పెంపు. గత మార్చిలో రూ. 144, ఏప్రిల్ 1న రూ. 200 చొప్పున పెంచిన ప్రభుత్వం, తాజాగా ఈ భారీ పెంపును అమలు చేసింది.

వాణిజ్య సిలిండర్ల ధరలు ఆకాశాన్ని తాకుతున్నప్పటికీ, సాధారణ గృహ వినియోగదారులకు మాత్రం ప్రభుత్వం కొంత ఊరటనిచ్చింది. గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేసింది. తద్వారా సామాన్య ప్రజలపై అదనపు భారం పడకుండా జాగ్రత్తలు తీసుకుంది.

అదేవిధంగా, పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలలో కూడా ఎటువంటి మార్పులు చేయలేదు. విమానయాన రంగానికి మేలు చేకూరుస్తూ, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలను కూడా యథాతథంగా ఉంచింది. ప్రస్తుతం వాణిజ్య రంగానికి మాత్రమే పరిమితమైన ఈ భారం, హోటల్ ధరలు మరియు బయట లభించే ఆహార పదార్థాల వ్యయంపై ప్రభావం చూపే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పైలట్ల విశ్రాంతి నిబంధనల అమలులో జాప్యం

**మొదటిపేజీ తరువాయి..** ఆందోళనకర ఘటనల నేపథ్యంలో, ఈ అంశంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)కు వారు లేఖ రాశారు.

విమాన ప్రయాణ భద్రత మరియు సిబ్బంది శ్రేయస్సు విషయంలో రాజీ పడకూడదని అసోసియేషన్ స్పష్టం చేసింది. గతంలో తాము చేసిన పలు విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోకుండా, నిబంధనల అమలును పదేపదే వాయిదా వేయడం వల్లే ప్రస్తుత క్లిష్ట పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని వారు ఆరోపించారు. ఎయిర్‌లైన్ సంస్థలకు క్రమం తప్పకుండా మినహాయింపులు ఇవ్వడం వల్ల, ఎఫ్‌డీటీఎల్ నిబంధనల ఉద్దేశమే దెబ్బతింటోందని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది.

తాత్కాలిక ఉపశమన చర్యలుగా ప్రారంభించిన ఈ సడలింపులే ప్రస్తుతం పైలట్లకు శాపంగా మారాయని, దీనివల్ల వారికి సరైన విశ్రాంతి లభించడం లేదని వారు పేర్కొన్నారు. తగిన విశ్రాంతి లేకపోవడం వల్ల పైలట్లు శారీరకంగా మరియు మానసికంగా తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, ఇది విమాన ప్రయాణ భద్రతకు ముప్పు కలిగించే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. కనుక, ఇప్పటికైనా డీజీసీఏ జోక్యం చేసుకుని, ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను కచ్చితంగా అమలు చేసేలా కొత్త మార్గదర్శకాలను తక్షణమే జారీ చేయాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది.

# 15 పోలింగ్ బూత్‌లలో నేడు రీపోలింగ్

**మొదటిపేజీ తరువాయి..** అందిన నివేదికల ఆధారంగా, ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 58, సబ్‌సెక్షన్ (2) కింద ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ వెల్లడించింది. ఈ విషయాన్ని అభ్యర్థులకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని, రీపోలింగ్ జరిగే ప్రాంతాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించింది. కాగా, రాష్ట్రంలో తుది దశ పోలింగ్ గత నెల 29నే ముగియగా, ఫలితాలు మే 4న వెలువడనున్నాయి.

ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలు - ఈసీ స్పందన:

మరోవైపు, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేసిన భవానీపూర్ నియోజకవర్గంలో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందంటూ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) చేసిన ఆరోపణలను ఎన్నికల సంఘం పూర్తిగా తోసిపుచ్చింది. భవానీపూర్ కౌంటింగ్ కేంద్రమైన సఖావత్ మెమోరియల్ స్కూల్ వద్ద ఈవీఎంలను ట్యాంపర్ చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని టీఎంసీ ఆరోపించింది. అయితే, నార్త్ కోల్‌కతా జిల్లా ఎన్నికల అధికారి స్మితా పాండే ఈ ఆరోపణలను ఖండించారు. పోస్టల్ బ్యాలెట్ల విభజన అనేది ఒక చట్టబద్ధమైన ప్రక్రియ అని, ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు వేస్తారని, ఈ మొత్తం ప్రక్రియ అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వాతావరణంలో జరుగుతుందని వివరించారు. ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్, పోస్టల్ బ్యాలెట్ల రూమ్ వేర్వేరుగా ఉంటాయని, అన్నీ నిబంధనల ప్రకారమే సీల్ చేయబడి ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు.

ఈ వివాదం నేపథ్యంలో, కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకున్న సీఎం మమతా బెనర్జీ సుమారు నాలుగు గంటల పాటు అక్కడే ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, సీసీటీవీల ఏర్పాటు తప్పనిసరి అని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర బలగాలు తనను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నాయని, ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అక్రమాలను సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ప్రజల ఓట్లపై తనకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలోనే తాను క్షేత్రస్థాయికి వచ్చానని మమతా బెనర్జీ పేర్కొన్నారు.

## పంజాబ్ అసెంబ్లీలో దుమారం

### సిఎం మద్యం మత్తుల ఉన్నారంటూ కాంగ్రెస్ విమర్శలు

**చండీఘడ్, మే1** పంజాబ్ అసెంబ్లీలో దుమారం చెలరేగింది. సీఎం భగవంత్‌మాన్ మద్యం తాగి వచ్చారని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు. మే డే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. పలుమార్లు తడబడ్డారని అన్నారు. సభ్యులందరికీ బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయాలని స్పీకర్‌ను కోరారు. భగవంత్‌మాన్ అసెంబ్లీలో ప్రసంగిస్తున్న సమయంలో ఆయన మద్యం మత్తులో ఉన్నారని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆరోపించడంతో ఈ వివాదం చెలరేగింది. సీఎం అసెంబ్లీలో మాట్లాడుతున్న వీడియోను శిరోమణి అకాలీదళ్ నేతలు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్‌గా మారింది. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి మద్యం సేవించి అసెంబ్లీకి రావడం సిగ్గుచేటని ఆ పార్టీ విమర్శించింది. నిజానిజాలు బయటపెట్టడానికి ప్రజల సమక్షంలో భగవంత్‌మాన్‌కు డోప్ టెస్ట్ నిర్వహించాలని డిమాండ్ చేసింది.

## రోడ్డు టెండర్లలో ‘ఎక్సెస్’ గోల్మాల్: హరీష్‌రావు సంచలన ఆరోపణలు - తాగునీటి సమస్యపై ప్రభుత్వంపై విమర్శలు

**హైదరాబాద్:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రాజెక్టుల టెండర్లలో భారీ అవినీతి జరుగుతోందని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల్లో చేపట్టిన టెండర్లపై ఆయన సంచలన ఆరోపణలు చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రస్తావించిన ‘హ్యామ్’ (హామ్) రోడ్ల కుంభకోణం ఇప్పుడు నిజమైందని ఆయన పేర్కొన్నారు.

టెండర్లలో భారీ అదనపు భారం:

రాష్ట్రంలోని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల్లో 22 నుంచి 25 శాతం వరకు ఎక్సెస్ టెండర్లు దాఖలయ్యాయని హరీష్ రావు ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై వేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతోందని వివరించారు.

ఆర్అండ్‌బీ శాఖలో రూ.11 వేల కోట్ల అంచనా విలువ గల టెండర్లు రూ.15 వేల కోట్లకు చేరాయని, అలాగే పంచాయతీరాజ్ శాఖలో రూ.6 వేల కోట్ల టెండర్లు రూ.8 వేల కోట్లకు పెరిగాయని గణాంకాలతో సహా విమర్శించారు. జాతీయ రహదారుల పనులకు తక్కువ ధరకు టెండర్లు వస్తుంటే, రాష్ట్ర రహదారుల పనులకు మాత్రం ఎక్సెస్ రేట్లతో టెండర్లు రావడం వెనుక భారీ కుట్ర ఉందని ఆయన మండిపడ్డారు.

ఈ ప్రాజెక్టుల్లో 40 శాతం ప్రభుత్వం భరిస్తుంటే, మిగిలిన 60 శాతం కాంట్రాక్టర్లు బ్యాంకు రుణాల ద్వారా సమకూర్చుకోవాలని, వీటికి ప్రభుత్వం సావరిన్ గ్యారెంటీ ఇవ్వడం వల్ల చివరికి ఆ భారం ప్రజలపైనే పడుతుందని హరీష్ రావు హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ టెండర్ల ప్రక్రియలో ఒకే కంపెనీకి 15 వరకు ప్యాకేజీలు దక్కేలా చేయడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల అంశంపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు దానికి భిన్నంగా ఎలా వ్యవహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ టెండర్లు, మొబిలైజేషన్ అడ్వాన్స్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, రిటైర్ అయిన అధికారులకు ఎక్స్‌టెన్షన్లు ఇచ్చి వారి ద్వారానే తప్పుడు పనులు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

తాగునీటి కష్టాల వెనక్కి:

రాష్ట్రంలో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మళ్లీ పాత రోజుల్లోని నీటి కష్టాలను తీసుకువచ్చిందని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. “పథకాలు ఉన్నాయి కానీ ఫలితం లేదు, పైపులు ఉన్నాయి కానీ నీళ్లు రావు” అని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాటు కేసీఆర్ హయాంలో ‘మిషన్ భగీరథ’ ద్వారా ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు చేసి సురక్షిత నీరు అందించామని, ఇప్పుడు ఆ పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.

మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో పల్లె నుంచి పట్నం వరకు ప్రజలు ట్యాంకర్ల కోసం, బిందెలతో నీటి కోసం పడిగాపులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల కష్టాల కంటే కేసీఆర్ పై కోపమే ఎక్కువైందని, అబద్ధాల ప్రవాహాన్ని ఆపి, వెంటనే ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద అర్థరాత్రి మమత

### మమత కదలికలపై నిఘా పెట్టామన్న సువేందు

**కోల్‌కతా,మే1 :** కోల్‌కతాలోని ఒక ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం రాత్రి నాలుగు గంటల సేపు ఉండటం, తెల్లవారుజామున 12.07 గంటలకు అక్కడి నుంచి వెళ్లిపోవడంపై బీజేపీ నేత సువేందు అధికారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాలకు మందు ఎలాంటి అవకతవకలు జరగకుండా ఆమె కదలికలపై తాము నిఘా ఉంచినట్టు చెప్పారు. అనుక్షణం ఆమె కదలికను తమ ఏజెంట్ గమినిస్తూ వచ్చినట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి భవానీపూర్ స్ట్రాంగ్ రూమ్‌లో మమతా బెనర్జీ ఉన్న ఫోటోను సోషల్ మీడియాలో ఆయన శు క్రవారంనాడు షేర్ చేశారు.

’ఔట్‌గోయింగ్ సీఎం ఎంత ప్రయత్నించినా నిబంధనలు ఉల్లంఘించకుండా మేము అడ్డుకున్నాం’ అని సువేందు పేర్కొన్నారు. భవానీపూర్ నియోజక వర్గం నుంచి మమతాబెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీ చేశారు. ఖావత్ మెమోరియల్ స్కూలులో ఉన్న స్టాం÷-రగ్ రూమ్‌ను మమతాబెనర్జీ గురువారం రాత్రి సందర్శించడంతో హైడ్రామా చోటుచేసుకుంది. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతున్నట్టు పలు ఫిర్యాదులు వచ్చినందునే తాను స్వయంగా వచ్చినట్టు మమత చెప్పారు. కేంద్ర బలగాలు తొలుత తనను రానీయలేదన్న ఆమె.. అక్కడే నాలుగు గంటల పాటు ఉన్నారు. అనంతరం స్టాం÷-రగ్ రూమ్ నుంచి బయటకు వస్తూ, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే ఎలాంటి చర్యలను సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈవీఎంలు దొంగిలించేందుకు, ఓట్ల లెక్కింపులో అవకతవకలు చేసేందుకు ఎవరు ప్రయత్నించినా జీవన్మరణ పోరాటం చేస్తామని అన్నారు.

# ఇల్లందులో మిన్నంటిన మేడే సంబరాలు

❑ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు మే1 (జన సంఘర్షణ)**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రామిక వర్గానికి ఆయన మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. అనంతరం ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఆటో ట్రాలీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన, సంఘం సభ్యులతో కలిసి జెండాను ఎగురవేశారు. ఆటో కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా, ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో కార్మికులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని కోరం కనకయ్య కొనియాడారు. కార్మికులు ఐకమత్యంతో ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కార్మిక వర్గం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

❑ రైతులు సుస్థిర ఆదాయం పొందాలి
❑ సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలి.



**బోధన్ :మే 01 జన సంఘర్షణ**
రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మెండోరా మండల కేంద్రంలోని బుస్సాపూర్ రైతు వేదిక యందు 01.05.26 న ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో అవగాహనా కార్యక్రమంను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎం. సాయి చరణ్, కీటక శాస్త్రవేత్త మాట్లాడుతూ.. పొలంలో ఎకరాకు 5-6 లింగాకర్షక బుట్టలను అమర్చడం, పసుపు, నీలం రంగు జిగురు అట్టలు ఎకరాకు 20 చొప్పున ఉంచుకొని పురుగు యొక్క ఉధృతి ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు మాత్రమే రసాయన మందులు వినియోగించాలని, పంటలలో అవసరం మేరకు మాత్రమే నత్రజని ఎరువులను వేసుకొని పంట సాగు ఖర్చులు తగ్గించాలని సూచించారు. రైతులు పంటను చీడ పీడల నుండి రక్షించడం కోసం కేవలం రసాయన మందుల్ని విచక్షణారహితంగా పిచికారి చేయకుండా సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎస్. వైష్ణవ్, మండల వ్యవసాయ అధికారి రైతులు పంట పొలాల మొళు ్ళ కాల్చకుండా పొలంలో కలియదున్నే విధానాలను సూచించారు, పంట పొలాల లో నీటి వినియోగాన్ని అవసరం మేరకు సమర్థవంతంగా చేయాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఉద్యాన అధికారి వినాయక్, ఆయిల్ పామ్ సాగు, శాఖ పరమైన సబ్సిడీ విధానాల గురించి రైతులకు సూచించారు. పంట మార్పిడి, గిరాకి ఉన్న పంటల సాగు వంటి వివిధ విషయాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి- సాయి కృష్ణ, బుస్సాపూర్ గ్రామ సర్పంచ్ - ఎన్. శ్రీనివాస్, ఉప సర్పంచ్ - ఎమ్. సంపత్, సోన్పూర్ సర్పంచ్ - మల్కయ్య, సొసైటీ సెక్రటరీ సాయరెడ్డి, ఎఫ్. పి. ఓ సభ్యులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

❑ గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు



**కొత్తగూడెం మే 1 (జన సంఘర్షణ)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మే 4న ఖమ్మంలో నిర్వహించే భారీ జాబ్ మేళాకు నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రజా పాలనలో భాగంగా నిరుద్యోగుల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని యువత అందిపుచ్చుకోవాలని కోరారు.ఈ జాబ్ మేళాకు అనేక ప్రముఖ కంపెనీలు వస్తున్నాయని, అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు.ఈ జాబ్ మేళాకు అనేక ప్రముఖ కంపెనీలు వస్తున్నాయని, అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు.

# ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేవేడుకలు



**1-5-2026 జన సంఘర్షణ**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఈరోజు 141 వ ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన అశ్వరావుపేట లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం అశ్వరావుపేటలోని సిపిఐ నియోజకవర్గ కార్యాలయం సయ్యద్ మియాజాని భవన్ లో పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ కార్మికుల, శ్రమజీవుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేయాలని, 141 సంవత్సరాల క్రితం చికాగోలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. భారతదేశంలో శతాబ్దాలుగా కార్మికుల, కర్షకుల, బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తూ వస్తున్నామని, వారి హక్కులను కాపాడడానికి మరిన్ని ఉద్యమాలు చేస్తూ ముందుకు నడుస్తామని ఆయన అన్నారు. అమరజీవి కామ్రేడ్ మియా జానీ స్థూపం వద్ద సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. మే డే సందర్భంగా అశ్వరావుపేట పట్టణంలోని వివిధ ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ అడ్డాలు అయిన రింగ్ రోడ్ ఆటో యూనియన్ అడ్డా, భారత్ ఆటో యూనియన్, చికెన్, మటన్ వర్కర్స్ యూనియన్,ట్రాలీ ఆటో యూనియన్, చిన్న కార్ యూనియన్, వివిధ యూనియన్ అడ్డాల వద్ద, అదేవిధంగా మండలంలోని అన్ని శాఖలలో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు నిర్వహించి ఏఐటీయూసీ, సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, ఏఐటియుసి నాయకులు పఠాన్ జలాల్, అబ్బాస్, చెన్నారావు, దూలం పోసియ్య, సిపిఐ నాయకులు కార్యకర్తలు, ఏఐటియుసి, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొమరారంలో ఘనంగా మే డే: ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో ఎగిరిన ఎర్రజెండా



**ఇల్లందు మే 1 (జన సంఘర్షణ)**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఇల్లందు మండలం కొమరారంలో శుక్రవారం ఐఎఫ్టీయూ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా మే డే వేడుకలు జరుపుకున్నారు. యూనియన్ నాయకులు హమాలీ అడ్డా వద్ద జెండాను ఆవిష్కరించి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు.కార్మిక హక్కుల కోసం పోరాడిన వీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు..ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం!!




❑ ప్రపంచ కార్మికవర్గ పోరాటదినం

**బోధన్: మే 01జన సంఘర్షణ**
140వ మేడే ను పురస్కరించుకోని బోధన్ పట్టణంలోని శుక్రవారం ఉదయం ఐఎప్టియు కార్యలయం వద్ద ఎర్రజెండాను సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య ఆవిష్కరించారు. జెండావిష్కరణ అనంతరం వరదయ్య మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం తెచ్చిన కార్మికవ్యతిరేక లేబర్ కోడ్ల రద్దుకై పోరాటం చేయాలని కార్మికలోకానికి పిలుపు ఇచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలనురద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. కార్పోరేట్ వర్గాల ప్రయోజనాల కోసమేకార్మికచట్టాలను మార్చిందన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేశారని విమర్శించారు. సమానపనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీసవేతనం 26, వేల రూపాయాలు కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎప్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సయిలు ,తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గంగాధర్ గౌడ్ ,రాజ్ కూమార్, వినోద్, బండారి గంగాధర్, సయాగౌడ్, నారాయణ, శంకర్ గౌడ్, రాజేంధర్ గౌడ్, పల్లవి, శ్రీనివాస, వెంకట్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మేడే స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం: కందగట్ల సురేందర్



**కొత్తగూడెం మే 1 (జన సంఘర్షణ)**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ సెంటర్లో శుక్రవారం ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో 140వ మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్ హాజరై ఎర్ర జెండాను ఆవిష్కరించారు. 1886లో చికాగో కార్మికుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న 8 గంటల పనిదినమని సురేందర్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసేందుకు కార్మిక వర్గమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలి

❑ టియుసిఐ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి




**మణుగూరు మే 1 (జన సంఘర్షణ)**
మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమించాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మేడే సందర్భంగా మణుగూరులోని మున్సిపాలిటీ, పైలట్ కాలనీ, వంద పడకల ఆస్పత్రి, ఓసి-2 తదితర ప్రాంతాల్లో ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1886 చికాగో కార్మికుల రక్తతర్పణతో సాధించుకున్న 8 గంటల పనిదినం, 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నీరుగారుస్తోందని విమర్శించారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా, పనిగంటల పెంపును అడ్డుకునేందుకు కార్మిక వర్గమంతా ఎర్రజెండా నీడన ఐక్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
శనివారం 02 మే 2026

# చికాగో అమరుల స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటం

- కొమరారంలో ఘనంగా మే డే వేడుకలు
- నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు, హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్



ఇల్లెందు ప్రతినిధి( జన సంఘర్షణ)

కొమరారం, మే 1, 2026: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో 140వ మే డే వేడుకలు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చికాగో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అల్లూరి సెంటర్, పోచారం, అమర్‌సింగ్ తండా, బోయి తండా, సర్వే తండా, లక్ష్మీనారాయణ తండా ప్రాంతాల్లో హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో ఐఎఫ్‌టీయూ జెండాలను ఆవిష్కరించారు. అల్లూరి సెంటర్‌లో హచ్చు, పోచారంలో జర్పులా కోటు, సర్వే తండాలో పిక్న, లక్ష్మీనారాయణ తండాలో అజ్మీరా శ్రీను, అమర్‌సింగ్ తండాలో వీరేష్ జెండా ఆవిష్కరణ చేశారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కామ్రేడ్ మూడు మాలు అధ్యక్షత వహించగా, ఇల్లందు మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ మోతిలాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం పై రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో లక్షలాది సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు సరైన భద్రత, వసతులు లేకుండా పనిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మిక హక్కులను కాపాడాలని ఐఎఫ్‌టీయూ ఎన్నో పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను దెబ్బతీసిందని విమర్శించారు. ఈ చట్టాలు కార్మికులను కట్టుబానిసలుగా మార్చే విధంగా ఉన్నాయని, కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. అందుకే చికాగో కార్మికుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ఐక్యంగా పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ మండల నాయకులు కామ్రేడ్ జోగా కృష్ణ, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు హచ్చు, నాలి సుధాకర్, జీవన్, ఈరన్న, మోహన్, మంగీలాల్, శ్రీను, కోటు, పోచారం గ్రామ కార్యదర్శి తుడుం శ్రీను, ఉప సర్పంచ్ కోడి పాపయ్య, రాజాలు, మాజీ సర్పంచ్ వాంకుడోతూ శ్రీను, హుస్సేన్ రాంచంద్, జర్పులా లక్ష్మణ్, భూక్యా లక్ష్మ, గంగవత్ హరి, సుమన్, ధర్మా, రాములు, కుంజా నర్సయ్య, అవుదొడ్డి వెంకన్న, గుగులోత్ బిచ్చ, గుగులోత్ దేవా, కాంపాటి ధర్మన్న, నాగన్న, నరసయ్య, మల్లెల కృష్ణ, బానోత్ మాలు, రవి, నవీన్, వస్య, ప్రవీణ్, సాయి కుమార్, నందు తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికుల ఐక్యతకు పిలుపు

- ఇల్లందులో ఘనంగా వేడుకలు
- లేబర్ కోడ్‌లపై ఆందోళన, సింగరేణి సమస్యల పరిష్కారానికి చర్యలు కోరిన నాయకులు

ఇల్లందు ప్రతినిధి (జన సంఘర్షణ)

ఇల్లందు, మే 1: కార్మికుల హక్కుల సాధనకు ప్రతీకగా నిలిచిన మే డే సందర్భంగా ఇల్లందులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సోదరీ సోదరీమణులకు మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయకులు ఐక్యతకు పిలుపునిచ్చారు. 1886 మే 1న అమెరికాలోని చికాగోలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేపట్టిన శాంతియుత ఉద్యమం రక్తపాతం జరిగినప్పటికీ, ఆ త్యాగాల ఫలితంగా కార్మిక హక్కులు సాధించబడ్డాయని గుర్తుచేశారు. ఆ చరిత్రే మే డేగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెద్ద పెట్టుబడిదారులు కార్మిక సంఘాలను బలహీనపరచే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల ఒత్తిడికి లోనై కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చే ప్రక్రియ కార్మిక హక్కులకు భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే 130 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇల్లందు బొగ్గు గనుల ప్రాముఖ్యత తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాజకీయ జోక్యం పెరగడం వల్ల సింగరేణి సంస్థ అస్తవ్యస్తంగా మారుతోందని నాయకులు పేర్కొన్నారు. పూసపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును వెంటనే ప్రారంభించి, బదిలీ అయిన కార్మికులకు ఉపాధి కల్పించి, ఆధారపడిన కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, ఏరియా ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, దిండిగల్ రాజేందర్ మాట్లాడారు. అలాగే కేటీసి ఇంచార్జ్ ఎండి షాకీర్, టీబీజీకేఎస్ నాయకులు ముఖేష్ పాసి, రాసపల్లి శ్రీనివాస్, మహేష్, ఇమ్రాన్, గడ్డి శీను, ముత్యం తదితరులు పాల్గొన్నారు.





# మొక్కజొన్న పంట దగ్ధమైన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటాం

- దగ్ధమైన పంటను పరిశీలించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



కుబీర్, మే 1 (జన సంఘర్షణ)

విద్యుత్ షాక్ తో, అగ్ని ప్రమాదాలతో మొక్కజొన్న పంట పూర్తిస్థాయిలో దగ్ధమైన రైతాంగానికి ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వెల్లడించారు. శుక్రవారం కుబీర్ మండలంలోని పార్డి (కె )గ్రామంలో 14 మంది రైతులకు చెందిన 21 ఎకరాల మొక్కజొన్న పంట విద్యుత్ షాక్ తో కాలి బూడిద కావడంతో పంటను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పంట చేతికి అంది వచ్చే సమయంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని, ఎకరానికి 80 వేల వరకు రైతుకు నష్టం జరిగిందని, రెవెన్యూ వ్యవసాయ అధికారులు పంట నష్ట విషయమై ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు తానున్నానని భరోసా కల్పించిఓదార్చారు. ఈ ఘటన పట్ల స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం పట్ల ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతుకు ఇలా జరిగితే ఆ బాధ ఏంటో రైతు బిడ్డగా నాకు తెలుసాన్నారు. ఈసారి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి కావడం జరిగిందని, అధికారులు నష్టాన్ని అంచనా వేసి, తనకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సిందిగా కోరారు. రైతులు నష్టపోయిన విషయాన్ని మరో మారు ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖ మంత్రి కి వివరిస్తానని చెప్పారు. ఆయన వెంట అధికారులు, స్థానిక నాయకులు, బాధిత రైతులు ఉన్నారు.

## 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

భద్రాచలం మే 1 (జన సంఘర్షణ)

నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



వెంకట్రావు దుమ్ము గూడెం మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మొత్తం 20 చెక్కులలో ఎస్టీ-4, ఎస్సీ-4, బీసీ-12 చొప్పున పంపిణీ చేశారు.సంక్షేమ పథకాలను మారుమూల ప్రాంతాలకు చేరవేస్తున్నందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశోక్ నగర్‌లో టియుసిఐ మేడే జెండా ఆవిష్కరణ



హైదరాబాద్ సిటిబ్యూరో / మే 1( జనసంఘర్షణ )

మేడే 140వ దినాన్ని పురస్కరించుకుని అశోక్ నగర్ భవన నిర్మాణ కార్మిక అడ్డాలో నూతనంగా జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. హన్మేష్ మాట్లాడుతూ 60 ఏళ్ళు దాటిన భవన నిర్మాణ కార్మికులకు రూ.3 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, సహజ మరణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రైవేట్ ఏజెన్సీలను రద్దు చేయాలని కార్మికులు పోరాడాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ ఏరియా సంఘం అధ్యక్షుడు కుంబోజి కిరణ్ జెండా ఆవిష్కరణ చేయగా, కార్యదర్శి నాగన్న, పి.వై.ఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బి ఎస్ కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి సి. ఎం సుధాకర్, రాము, సంపత్, శ్రీనివాస్,

# కొత్తగూడెంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం: రోడ్డుపైనే స్తంభాలు.. పొంచి ఉన్న ప్రమాదం!

కొత్తగూడెం మే 1 (జన సంఘర్షణ)





జిల్లా కేంద్రంలోని గణేష్ టెంపుల్ ఏరియా, బసంతి హాస్పిటల్ వెనుక భాగంలో వారం రోజులుగా విద్యుత్ అధికారులు రోడ్డుకు అడ్డంగా స్తంభాలు వేసి వదిలేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎలాంటి ప్రణాళిక లేకుండా ఇరుకు రోడ్లపై గుంతలు తవ్వి, అందులో ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ప్రాణభయంతో వణికిపోతున్నారు.వారం క్రితం గుంతలు తవ్విన అధికారులు, పనులు పూర్తి చేయకుండా స్తంభాలను రోడ్డుపైనే వదిలేశారు.గుంతల్లో నుంచి బయటకు వచ్చిన ఇనుప చువ్వల వల్ల రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.ఏదైనా ప్రమాదం జరగకముందే ఉన్నతాధికారులు స్పందించి, ఆ స్తంభాలను తొలగించి రోడ్డును క్లియర్ చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## సింగరేణి మండలంలో ఘనంగా 140వ మేడే వేడుకలు

- పలు గ్రామాల్లో ఎర్రజెండాల ఆవిష్కరణ

సింగరేణి ప్రతినిధి. (జన సంఘర్షణ )





సింగరేణి మండల పరిధిలో పలు గ్రామాల్లో 140వ మేడే వేడుకలను సి.పి.ఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టేకులగూడెం, పంతులు నాయక్ తండ ఎస్సీ కాలనీ, తుడుతులగూడెం, మడంపల్లి, మాదారం, వి.ఎస్.పి స్టీల్ ప్లాంట్ గేటు టి.యు.సి వద్ద, పోలంపల్లి, కారేపల్లి బాలు నాయక్ సెంటర్ వంటి ప్రాంతాల్లో మేడే ఎర్రజెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సి.పి.ఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ జెండాలను ఆవిష్కరించి మాట్లాడుతూ, భూమి, భుక్తి, విముక్తి కోసం అనేకమంది అమరవీరులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. 139 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడిన కార్మికులు భూస్వాముల తూటాలకు బలైపోయారని, వారి రక్తంతో పుట్టినదే ఈ ఎర్రజెండా అని అన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు. మాదారం గ్రామంలో మేడే జెండాను ముక్తి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి గుగులోత్ తేజ నాయక్ మాట్లాడుతూ.. పాలక వర్గాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. వేలాది ఎకరాల భూముల కోసం పోరాడి పేదలకు భూములను పంచిపెట్టడంలో ఎర్రజెండా కీలక పాత్ర పోషించిందన్నారు. ఫాసిస్టు పాలన పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల నాయకులు పులకాని సత్తిరెడ్డి, వడ్డే వెంకటేశ్వర్లు, బాలు నాయక్, రావుల నాగేశ్వరావు, లారీ డ్రైవర్ కోయిల శ్రీనివాసరావు, మేములపల్లి వీరన్న, రెడ్డి మల్ల మహేష్, కుంట నరేష్, ముక్తి ప్రభాకర్, మేములపల్లి రమేష్, భూక్య నాగరాజు, బిక్కసాని భాస్కరరావు, గుమ్మడి సరోజిని, తేజవత్ రంగ్య, కొలిచాలం శ్రీను, గ్రామ కార్యదర్శి గోగేల రాము, టి.యు.సి మండల కార్యదర్శి జోగానాగేశ్వరరావు, గుమ్మడి ఎర్రయ్య, ముక్తి ప్రకాష్, బానోత్ మోహన్, కోడెం సీతారాములు, రమేష్, ముక్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య కీర్తనలు ప్రజాబాహుల్యం..




హైదరాబాద్ సిటిబ్యూరో / మే 1( జనసంఘర్షణ )

అన్నమయ్య కీర్తనలు ప్రజా బాహుళ్యంలో ప్రచారానికి ఎందరో గళ మాధుర్యం దోహదం చేసిందని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ అన్నారు ఆ కోవలో గానం చేసిన పారుపల్లి రంగనాథ్ వ్యాఖ్యానం చేసిన కామిశెట్టి శ్రీనివాసులు చరిత్ర లో నిలిచి పోతారు అని ఆయన చెప్పారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై నవ్య నాటక సమితి అన్నమాచార్య మిషన్ సంయుక్తం గా అన్నమయ్య 618 వ జయంతి మహోత్సవం చేశారు ఈ సందర్భంగా పారుపల్లి రంగనాథ్ కు అన్నమయ్య సంకీర్తనా గాన నిపుణ బిరుదు తో సత్కరించి మాట్లాడారు మహా పండితులు వేటూరి ప్రభాకర శాస్త్రి అన్నమయ్య సంకీర్తనల ను వెలుగు లోకి తెచ్చే ప్రయత్నం చేసిన సందర్భం లో పలువురు అవి సాహిత్యమే కాదని వ్యతిరేకించారు అని గుర్తు చేశారు నేడు అవే కీర్తనలు దేశ ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు పాడుకునే దైనందిన గీతాలు గా వెలుగు తున్నాయి అని చెప్పారు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ పారుపల్లి రంగనాథ్ ఆలపించిన గోవింద నామాలు ఏడుకొండలు పై ప్రతిధ్వనిస్తూ ఉంటాయి అని వివరించారు. ఆచార్య ఫణీంద్ర రంగనాథ్ పై రాసిన సన్మాన పత్రం చదివారు. రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి వసుంధర మాట్లాడుతూ కామిశెట్టి శ్రీనివాసులు అన్నమాచార్య ప్రాజెక్ట్‌లో చేసిన కృషి నీ తెలిపారు డాక్టర్ చంద్ర శేఖర్ స్వాగతం వచనాలు లో అన్నమయ్య మిషన్ లక్ష్యం తెలిపారు. విజయ కుమార్ సుధా మాల కామిశెట్టి గోదా లక్ష్మీ కార్యక్రమం పర్యవేక్షణ చేశారు . తోలుత తొమ్మిది మంది నృత్య గురువులు శిష్య బృందం అన్నమయ్య శ్రీ కృష్ణ సౌరభం పేరిట అన్నమయ్య కీర్తనలు నృత్య శైలి లో ప్రదర్శించారు.

## జూన్2 లోపు ఉద్యోగ నోటిఫికేషన్స్ వేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం నిరుద్యోగ జెఏసినేత కయ్యు వెంకటేష్...

❑ చిక్కడపల్లి లైబ్రరీ వేదికగాఇరుద్యోగుల హెచ్చరిక...



హైదరాబాద్ సిటిబ్యూరో /మే 1( జనసంఘర్షణ ) బికాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అడ్డమైన హామీలను నమ్మి నిరుద్యోగులం మోసపోయి గోసపడుతున్నాం. రెండున్నరా ఏళ్లు గడుస్తున్న ఒక్క జనరల్ నోటిఫికేషన్స్ ఇవ్వకుండా నిరుద్యోగులను నయవంచనకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరుద్యోగులు ఆవేదనతో బాధపడుతున్నారు.ఇకనైనా జూన్ 2లోపు 29,46,108, 04జీవోలను రద్దు చేసి ఉద్యోగాల వయోపరిమితిని 46 కు పెంచి కాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలు అన్నింటినీ భర్తీ చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు.నిరుద్యోగులను అడ్డం పెట్టుకొని పదవులు పొందిన మేధావులు 20మంది నిరుద్యోగులు చనిపోయిన కనీసం స్పందించకపోవటం బాధాకరం. జూన్ 2లోపు ఖాళీలను భర్తీ చేయకపోతే తర్వాత జరిగే పరిణామాలన్నింటికి కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి, నిరుద్యోగులను అడ్డం పెట్టుకొని పదవులు పొందిన మేధావులుగా పిలువబడే వాళ్లందరూ బాధ్యత వహించాలని చిక్కడపల్లి లైబ్రరీ వేదికగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జె ఏ సి నేతలు కిరణ్ రాథోడ్,కుమార్,శ్రీను, అఖిల్ నాయక్, వెంకీ గౌడ్,రమేష్,సంపత్,మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎండలో ఎంఎన్ఆర్ఈజీప కూలీల కష్టాలు

❑ మే డే రోజున ఉపాధి పని పెంటాఖుర్దు గ్రామంలో
❑ బోధన్ మండలం పెంటాఖుర్దు గ్రామంలో



బోధన్: మే 01 జన సంఘర్షణ
అది చూసిన సిపిఐ కార్యకర్తలు ఈరోజు మే డే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా సెలవు దినం మండుతున్న ఎండలో కూలీలతో పని చేయిస్తున్నావు అని అడగగా సమాధానం చెప్పలేక పోయాడు. ఫీల్డ్ అసిస్టెంట్ నీడ లేదు, నీరు లేదు, ప్రథమ చికిత్స లేదు
మండుతున్న ఎండలో పనికార పథకం (ఎంఎన్ఆర్ఈజీఏ) కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకు నమోదవుతున్నప్పటికీ, పనిస్థలాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కూలీలు చెబుతున్న ప్రకారం, పనిస్థలాల్లో టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో మండుతున్న ఎండలోనే పనిచేయాల్సి వస్తోంది. తాగునీటి సదుపాయం సరిపడా లేకపోవడం వల్ల దాహార్తితో అలమటిస్తున్నారు. కొంతమంది తమతో తెచ్చుకున్న నీటిపైనే ఆధారపడుతున్నారు. అలాగే, పనిలో భాగంగా రాళ్లు, మట్టి పనులు చేస్తుండగా కాళ్లకు, చేతులకు గాయాలు అవుతున్నా, ప్రథమ చికిత్స ఫస్ట్ ఎయిడ్ సదుపాయం లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. చిన్న గాయాలే పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉందని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పనిస్థలాల్లో నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ, వాటి అమలు లోపిస్తున్నదని కూలీలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## బుద్ధ మూర్తి విగ్రహా ప్రతిష్టాపన

❑ ముఖ్యఅతిథిగా పాల్గొన్న భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్



తానూర్, మే 1 (జన సంఘర్షణ)
తానూర్ మండలం లోని ఝరి బి గ్రామంలో శుక్రవారం గౌతమ బుద్ధుని యొక్క విగ్రహా ప్రతిష్టాపన అంగ రంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ పాల్గొని గౌతమ బుద్ధునికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా బుద్ధుని మార్గంలో నడవాలి వారి యొక్క ఆచరణను పాటించాలి. గౌతమ బుద్ధుని కంటే ఈ శ్రేష్టమైన వ్యక్తి భారతదేశంలో కానీ ప్రపంచంలో కానీ ఎవరూ లేరు. వారి బాటలోనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నడిచి మన భారతదేశానికి మనికట్టు లాగా రాజ్యాంగాన్ని తయారుచేసి మనకు ఇవ్వడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వల్ల ఈరోజు ఇంత చక్కగా ఇంత బట్టలు వేసుకొని తిరుగుతున్నామంటే బాబాసాహెబ్ అంబేద్కర్ గారి త్యాగం ఎవరు కూడా మర్చిపోవద్దని మీ సభ ముఖంగా తెలియజేయడం. జరుగుతుంది ఈ కార్యక్రమంలో సమతా సైని గల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ గడపాలే బౌద్ధ మతం సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు వాగ్మేరే నారాయణ గారు గ్రామ సర్పంచ్ కమల భాయి బాబన్న బొడ్డోళ్ళ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భైంసా మేకల దేవదాస్, గ్రామ వార్డ్ సభ్యులు షేక్ రజాక్,అసం బాబు , బాలాజీ పటేల్, తవల్వాడ్ రాందాస్ , బొడ్డోళ్ళ సాయినాథ్, మేకల ఈశ్వర్ దాస్ డా. లక్పతివార్ నాగభూషణ్ , సుభాష్ పటేల్, జంగిల్ వాడు రాందాస్, గైక్వాడ్ లాలూ బొడ్డోళ్ళ యోగేష్ గైక్వాడ్ సాయినాథ్ ఝరి గ్రామస్తులు వివిధ గ్రామాల సమ్మెలు బౌద్ధ భిక్షులు గౌతమ బుద్ధుని అభిమానులు అంబేద్కర్ అభిమానులు ఝరి బి గ్రామం విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు బన్సోడె గౌతమ్ , గాదెవార్ విలాస్, బహుజన సమాజ బంధువులు మహిళలు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేవేడుకలు





1-5-2026 జన సంఘర్షణ
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఈరోజు 141 వ ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన అశ్వరావుపేట లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం అశ్వరావుపేటలోని సిపిఐ నియోజకవర్గ కార్యాలయం సయ్యద్ మియాజాని భవన్ లో పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ కార్మికుల, శ్రమజీవుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేయాలని, 141 సంవత్సరాల క్రితం చికాగోలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. భారతదేశంలో శతాబ్దాలుగా కార్మికుల, కర్షకుల, బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తూ వస్తున్నామని, వారి హక్కులను కాపాడడానికి మరిన్ని ఉద్యమాలు చేస్తూ ముందుకు నడుస్తామని ఆయన అన్నారు. అమరజీవి కామ్రేడ్ మియా జానీ స్థూపం వద్ద సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. మే డే సందర్భంగా అశ్వరావుపేట పట్టణంలోని వివిధ ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ అడ్డాలు అయిన రింగ్ రోడ్ ఆటో యూనియన్ అడ్డా, భారత్ ఆటో యూనియన్, చికెన్, మటన్ వర్కర్స్ యూనియన్,ట్రాలీ ఆటో యూనియన్, చిన్న కార్ యూనియన్, వివిధ యూనియన్ అడ్డాల వద్ద, అదేవిధంగా మండలంలోని అన్ని శాఖలలో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు నిర్వహించి ఏఐటీయూసీ, సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, ఏఐటియుసి నాయకులు పఠాన్ జలాల్ ,అబ్బాస్, చెన్నారావు, దూలం పోసియ్య, సిపిఐ నాయకులు కార్యకర్తలు, ఏఐటియుసి,ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మే డే స్ఫూర్తితో లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలి

❑ కార్మికులు ప్రతిఘటించకపోతే బానిసత్వం తప్పదు - సిపిఐ నేత రావి శివరామకృష్ణ



సింగరేణి ప్రతినిధి (జన సంఘర్షణ)
కారేపల్లి: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సింగరేణి మండలం బాజీ మల్లయ్యగూడెంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించడంతో పాటు కారేపల్లి క్రాస్, మండల కేంద్రం, మాదారం, విశ్వనాథపల్లి, ఉసిరికాయలపల్లి, సీతారాంపురం గ్రామాలలో ఎర్రజెండాలు ఆవిష్కరించారు. "ప్రపంచ కార్మికులారా ఏకంకండి... పోరాడితే పోయేది ఏమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప" అనే నినాదాలతో కార్యక్రమం సాగింది. సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని నేతలు పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ మాట్లాడుతూ, అమెరికాలోని చికాగోలో కార్మికులు చిందించిన రక్తంతో 8 గంటల పని చట్టాలు, కనీస వేతనాలు వంటి హక్కులు సాధించుకున్నారని గుర్తు చేశారు. ఆ పోరాటాల ఫలితంగా వచ్చిన కార్మిక చట్టాలను ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. కార్మికులు ఈ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని, లేకపోతే పెట్టుబడిదారీ శక్తులు కార్మికులను బానిసలుగా మార్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏఐటియుసి-సిపిఐ ఆధ్వర్యంలో ఈ కోడ్‌ల రద్దు వరకు ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, అప్పటి వరకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని మేడే సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, చెన్న శెట్టి భూషయ్య, పార్టీ నాయకులు అనంతరామయ్య, గ్రామ సర్పంచ్ కోరం కోటమ్మ, ఉపసర్పంచ్ ఉపేంద్ర, ముక్తినేని మోహన్ రావు, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, బొమ్మగాని మహేష్, దంసలపూడి రాములు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో కార్మిక అమరుల స్ఫూర్తితో పాలకవర్గ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం...

❑ ఎల్.చిన్న పర్వయ్య ఎఐకెఎమ్ఎస్ బోధన్ మండల అధ్యక్షులు




బోధన్ : మే 01 జన సంఘర్షణ

సిపి ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ,అనుబంధ ప్రజా సంఘాలు అయినా ఎఐకెఎమ్ఎస్ , ఐఎఫ్ టీ యుఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ చౌరస్తాలో, మున్సిపాలిటీ కార్యాలయం ముందు, అనిల్ టాకీ చౌరస్తా, బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలో 140 వ మేడే సందర్భంగా సుత్తి కొడవలి గుర్తుతో ఉన్న ఎర్రజెండాను ఎగరవేయడం జరిగింది
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్. చిన్న పర్వయ్య మాట్లాడుతూ..పని గంటల తగ్గింపు కోసం ,శ్రమకు తగ్గ వేతనం కోసం చికాగో కార్మికులు పోరాడి ప్రాణాలు కోల్పోయారని వారి రక్తం మడుగులో నుంచి ఎత్తిందే ఈ ఎర్రజెండా అని ఎర్రజెండా నేతృత్వంలో దేశంలో కార్మికుల ,రైతు కూలీల హక్కులకై అనేక పోరాటాలు జరిగాయని వారు పేర్కొన్నారు.. దిక్కుమొక్కు లేని జనానికి ఎర్ర జెండా బాసటగా నిలిచిందని వారు అన్నారు భూమిలేని నిరుపేదలకి భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూములను నిరుపేదలకు పంచిందని వారు గుర్తు చేశారు ,అట్లాగే కార్మికుల కోసం పోరాడి అనేక చట్టాలను రూపొందించేలా ఎర్రజెండా కృషి చేసిందని వారు పేర్కొన్నారు పోరాటాలకు త్యాగాలకు ముందుండి నిలబడుతుందన్నారు దేశంలో మోడీ ప్రభుత్వం కూలీల ఉపాధిని నిర్వీర్యం చేయడం కోసం ఉపాధి హామీ చట్టాన్ని మార్పులు తెచ్చి రైతు కూలీల పొట్ట కొడుతున్నాడని, కార్మికులు సాధించిన చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చాడని చికాగో కార్మికుల స్ఫూర్తితో కార్మికులు -కర్షకులు ఏకమై పాలకవర్గ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిదించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు ఆర్ గౌతమ్ కుమార్ సూర్య విట్టల్ భూమయ్య పేరోళ్ల పోశెట్టి సుధాకర్ రషీద్ సమీర్ ప్రకాష్ జయరాం లక్ష్మణ్ రఘు, ప్రతాప్ గంగారం లావణ్య సాయక్క తదితరులు పాల్గొన్నారు.

**మేడే సందర్భంగా వాడ వాడన ఎగిరిన ఎర్ర జెండా.**

బోధన్ పట్టణంలో 140 వ మే డే సందర్భంగా అంబేద్కర్ కాలనీలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఎఐకెఎమ్ఎస్ ఆధ్వర్యంలో సుత్తి కొడవలి గుర్తుతో ఉన్నటువంటి ఎర్రజెండాను ఎఐకెఎమ్ఎస్ బోధన్ మండల అధ్యక్షులు ఎల్ .చిన్న పర్వయ్య ఎగురవేశారు... బోధన మున్సిపాలిటీ కార్యాలయం ముందు భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్ టౌయు ఆధ్వర్యంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎస్. సుధాకర్ జెండాను ఎగరవేశారు . సీపీఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అనిల్ టాకీస్ చౌరస్తా వద్ద సిపిఐ యం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు పిరోళ్ళ పోశెట్టి ఎగురవేశారు. చికాగో కార్మిక అమరుల స్ఫూర్తితో పాలకవర్గ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం... బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎమ్ఎస్) ఆధ్వర్యంలో ఎఐకెఎమ్ఎస్ జిల్లా నాయకులు ఎస్కే రషీద్ జెండాను ఎగరవేశారు

# మంచి మార్కులు సాధించిన విద్యార్థినీకి సన్మానించిన సర్పంచ్ -ఎర్రచాచింతి



ఎల్లారెడ్డి,మే-1 (జన సంఘర్షణ )
ఇటీవల వెలువడిన తెలంగాణ 10వ తరగతి ఫలితాల్లో ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తాండకు చెందిన గిరిజన విద్యార్థినీ సభావాట్ హారికకు 564/600 మంచి మార్కులు సాధించి హాజీపూర్ గ్రామపంచాయతీలో అత్యున్నత మార్కులు సాధించిన హారికకు వారి తల్లిదండ్రులకు శుక్రవారం హాజీపూర్ తండా స్థానిక సర్పంచ్ రతన్, పంచాయతీ కార్యదర్శితో పాటు వార్డు సభ్యులు శాలులతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రతన్ మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. హారిక విజయాలు కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రతన్, ఉపసర్పంచ్ శివరాములు, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు అనుష, నరేష్, రవీందర్, గ్రామపంచాయతీ సిబ్బంది సుభాష్, మోతిరామ్, శ్రీను తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రగతి ధ్రువతార.. హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకల వెల్లువ!





**ఇల్లందు మే 1 (జన సంఘర్షణ)**
దశాబ్దాల కాలంగా వెనుకబాటుకు గురైన ఇల్లందు నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చిన ధీశాలి, మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణంలో జరిగాయి. కేవలం ఒక నాయకురాలి జన్మదినంగా కాకుండా, ఇల్లందు అభివృద్ధి ప్రస్థానాన్ని నెమరువేసుకునే వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది. పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ, తమ అభిమానాన్ని చాటుకున్నారు.

నియోజకవర్గ 70 ఏళ్ల చరిత్రలో ఇల్లందు గడ్డపై తొలి మహిళా ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించి, అసాధ్యమనుకున్న పనులను సుసాధ్యం చేసిన ఘనత హరిప్రియ నాయక్ కే దక్కుతుంది. గడిచిన ఐదేళ్లలో ఆమె వేసిన అభివృద్ధి ముద్ర నియోజకవర్గంలోని ప్రతి వాడలోనూ కనిపిస్తుంది. కేవలం అధికారం కోసమే కాకుండా, ప్రజా సంక్షేమమే పరమావధిగా ఆమె సాగించిన పాలన నేటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసింది. రాజకీయాల్లో నాయకులు వస్తుంటారు, పోతుంటారు.. కానీ నియోజకవర్గ భవిష్యత్తు కోసం ఒక దిశను, దశను నిర్దేశించే వారు కొందరే ఉంటారు. ఆ కోవలోకే వస్తారు హరిప్రియ నాయక్. కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గంలో ఆమె చేపట్టిన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన ఇల్లందును ప్రగతి పథంలో పరుగులు పెట్టించాయి. ఈ వేడుకల సందర్భంగా కార్యకర్తలు ఆమెను ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి తమ ఆత్మీయతను పంచుకున్నారు.

ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో హరిప్రియ నాయక్ నాయకత్వం ఇల్లందు నియోజకవర్గానికి మరింత అవసరమని ఆకాంక్షించారు. ఆమె మళ్లీ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ, ప్రజలకు విశిష్ట సేవలు అందించేలా భగవంతుడు ఆమెకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. రాజకీయ పరిపక్వత కలిగిన ఒక నేతగా ఆమె ప్రయాణం ఇల్లందు గడ్డపై సరికొత్త చరిత్రను లిఖిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు, మహిళా, యూత్, టౌన్ మరియు అనుబంధ విభాగాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యకర్తల కేరింతలు, అభిమానుల కోలాహలంతో ఇల్లందు పార్టీ కార్యాలయం సందడిగా మారింది. అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన బానోత్ హరిప్రియ నాయక్ పట్ల నియోజకవర్గ ప్రజల్లో ఉన్న నమ్మకం, గౌరవం ఈ వేడుకల ద్వారా మరోసారి సుస్పష్టమైంది.

# ఐదు ద్విచక్ర వాహనాలుచోరీ నిందితుడి అరెస్ట్

**ఎల్లారెడ్డి, మే -1(జన సంఘర్షణ )**
ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన వాహన దొంగతనాలపై పోలీసులు సమర్థవంతంగా చర్యలు చేపట్టి ఒక నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి ఐదు (05) ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రాజారెడ్డి అన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు మహమ్మద్ అహ్మద్ ఎల్లారెడ్డి పట్టణంలోని న్యూ అబాది కాలనీలో నివసిస్తూ, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గత కొంతకాలంగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నాడు. అతను డూప్లికేట్ తాళాలు ఉపయోగించి బైక్‌లను దొంగతనం చేసి, వాటి నంబర్ ప్లేట్లను మార్చి తన అవసరాలకు వినియోగిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. గత నెలలో ఎల్లారెడ్డి వారంతపు సంతలో పార్క్ చేసిన ఒక టీవీఎస్ వాహనాన్ని దొంగతనం చేసిన అనంతరం, మరిన్ని వాహనాలను దొంగతనం చేయాలనే ప్రయత్నంలో ఉండగా, పోలీసులు సాంకేతిక ఆధారాలు నమ్మకమైన సమాచారంతో నిందితుడిని గుర్తించి, 01.05.2026 న అతని నివాసంలో పట్టుకున్నారు. అతనిని విచారించగా, అతని ఇంటి వద్ద నుండి క్రింది వాహనాలను స్వాధీనం చేసుకున్నారు:

1. హీరో హోండా ప్యాషన్ ప్రో (బ్లూ కలర్)
2. టీవీఎస్ ఏక్సల్ (గ్రీన్ కలర్)
3. హీరో హోండా సీడీ 100 ఎస్ఎస్ (రెడ్ కలర్)
4. టీవీఎస్ ఏక్సల్ (గ్రీన్ కలర్)
5. హీరో హోండా ప్యాషన్ ప్లస్ (రెడ్ కలర్) ఈ

వాహనాలలో కొన్ని వాహనాల నంబర్ ప్లేట్లు మార్చబడినట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వాహనాల మొత్తం విలువ సుమారు రూ. 200000/- గా అంచనా వేయబడింది. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో, ఎస్సై మహేష్, సిబ్బంది ఎస్సై -2 సుబ్రహ్మణ్య చారి, ఏఎస్సై దేవగౌడ్,పోలీస్ సిబ్బంది ఇద్రిస్, అనిల్ గౌడ్, సంజీవ్, రాజేశ్వర్ రావు, గజీరాం కలిసి సమర్థవంతంగా కేసును ఛేదించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందిని అభినందించారు.



# పెద్దోడు ముద్దు.. పేదోడు వద్దు

**ఇది కోటగిరి ఎస్సై పనితీరుకు నిదర్శనం**

**పోతంగల్/మే 1//(జన సంఘర్షణ)**
ఎవరైనా పేదవాడు తనకు కావలిస్తే ఒక ట్రాక్టర్ ఇసుక ప్రభుత్వ అనుమతితో తీసుకువెళ్తే రాత్రిపూట తీసుకువెళ్తావా అంటూ కోటగిరి ఎస్సై బెదిరింపులకు పాల్పడుతున్నారు. గురువారం పోతంగల్ మంజీరా నదిలో ఓ రైతుకు సంబంధించిన ట్రాక్టర్ సాంకేతిక లోపం వల్ల ఇబ్బంది ఎదురైంది. వాస్తవానికి ట్రాక్టర్ సాంకేతిక ఇబ్బంది కలగకుంటే ఐదు గంటలకే మంజీరా నది నుంచి ప్రభుత్వం ఇచ్చిన వేబిల్తో ఇసుక తీసుకపోయే పరిస్థితి ఉండేది. ట్రాక్టర్ ఇబ్బంది పెట్టడం వల్ల కొద్దిగా ఆలస్యం జరిగింది. రాత్రి ఏడు గంటలకు కోటగిరి మీదుగా వర్నికి ఇసుక తీసుకెళ్తున్న ట్రాక్టర్ ను కోటగిరి ఎస్సై ఆపి ఈ రాత్రి ఇసుక తీసుకువెళ్తావా అన్ని బెదిరించి ట్రాక్టర్ లో ఉన్న ఇసుక అంతా కాల్ చేయించి ట్రాక్టర్ను ఇంటికి పంపించారు. 9 గంటలకు ఖనిజ అభివృద్ధి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా పోతంగల్ మంజీరా నదిలో గత నెల రోజులుగా కొనసాగుతున్న ఇసుక క్వారీ లో ఒకవైపు భారీ దోపిడీ కొనసాగుతుంది. ఈ దోపిడీలో పోలీస్ శాఖకు, రెవెన్యూ శాఖకు, ఆర్టీవో శాఖకు, చోట మోటా నాయకులకు కాసులు పెద్ద ఎత్తున ముట్టుతున్నాయి. వాస్తవానికి ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మంజీరా నది నుంచి ఇసుక లోడ్ చేసుకొని రోడ్డుపైకి వెళ్లి పోవాలని నిబంధన ఉంది. కానీ ఆ ఇసుక క్వారీ నిర్వాకులకు అధికార పార్టీ నాయకుల అండదండలు తోపాటు కొంతమంది పెద్దల హస్తం ఉండడం వల్ల గురువారం రాత్రి తొమ్మిది గంటలకు మంజీరా నది నుంచి 7 టిప్పర్లలో ఇసుక అనుమతులు లేకుండా తరలిపోతుంటే వాటిపై చర్య తీసుకోకుండా, ఒక సామాన్యుడు ఒక ట్రాక్టర్ ఇసుక రాత్రి 7 గంటలకు వే బిల్లుతో అధికారికంగా తీసుకు వెళ్తుంటే అడ్డుకున్న ఎస్సై, రాత్రి 9 గంటలకు మంజీరా నది నుంచి ఖనిజ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇసుక క్వారీ నుంచి ఏడు టిప్పర్లలో ఇసుక తరలించుకొని పోతుంటే వాటిని అడ్డుకోకపోవడంతో, చివరికి గ్రామస్తులే అడ్డుకున్నారు.



పేదోడికి ఒక న్యాయం... ఉన్నోడికి ఒక న్యాయమా అంటూ ఎస్సై పనితీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. పెద్దోడు ముద్దు... పేదోడు వద్దు అన్న విధంగా ఎస్సై పనితీరు స్పష్టంగా బయటపడింది బయట పడింది. ఈ విషయంపై కొంతమంది ఈ విషయంపై కొంతమంది జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్యకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇదండీ పోలీసుల కు జేబులు నుండే వాటికి అండగా ఉంటారు, జేబులు నిండని వాటికి అడ్డుకుంటారు. ఈ విషయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పందించి ఎస్సై పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




# సిపిఎం పార్టీ బోధన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏరాజ్ పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు



బోధన్ మే 01 జన సంఘర్షణ
బోధన్ మండలంలోని ఏరాజ్ పల్లి గ్రామంలో పార్టీ ఆఫీస్ వద్ద సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ సభ్యులు కుప్రియాల. బాలయ్య మేడి సందర్భంగా సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏశాల గంగాధర్. విశాల్. ఆసరి లింగం శాఖ కార్యదర్శి. సీనియర్ నాయకులు నల్ల సాయిలు. బోయి మదర్ సభ్యులు. సంజీవ్. స్వరూప. గంగాధర్. ఎన్ సాయిలు. రాజు. పోశెట్టి. గంగారం. తదితరులు పాల్గొన్నారు. మేడేను ఉద్దేశించి సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు. ఏషాల. గంగాధర్.. మాట్లాడుతూ 1886 నుండి ఆనాటి నుండి జరుపుకుంటున్నాము.. నేటికీ 140 సంవత్సరాలు అయింది.. అప్పటి అమరిక ప్రభుత్వం చికాగో నగరంలో కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటం చేస్తే ప్రభుత్వం కార్మికుల పైన కాల్పులు కాల్చి ఆ కాల్పుల్లో అనేకమంది కార్మికులు మరణించడం జరిగింది. మరణించిన కార్మికుల రక్తం నుండి తెల్ల గుడ్డను అద్ది ఎర్రజెండగా మార్చి వారికి స్ఫూర్తిగా ఆనాటి నుంచి ప్రపంచవ్యాప్తంగా మేడను నిర్వహించుకోవడం జరుగుతుంది.. అలాగే నేడున్న పెట్టుబడుదారి ప్రభుత్వాలు అలాగే భారతదేశంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కూడా కార్మికులు ఆనాడు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని తిరిగి ప్రయత్నాలు 12 గంటలకు పునరుద్దించారు 26 లేబర్ కోడ్లను రద్దుచేసి రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తున్నారు.. వీటి పైన దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు వ్యవసాయ కూలీ సంఘాలు రైతు సంఘాలు ప్రజలందరినీ కలుపుకొని పేద ఎత్తున ప్రజలను కలుపుకొనిఆందోళన పోరాటాలు నిర్వహించి ఈ విధానాలని రద్దు కొరకు దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఈరోజు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జయంతి మే ఒకటి. మే 19 సుందరయ్య వర్ధంతి. తను కార్మికుల దినోత్సవం పుట్టి మరణించే వరకు కార్మిక వర్గ రాజ్యం కొరకు పనిచేసి తనకున్న ఆస్తిని ప్రజలకు పంచిపెట్టడం. భార్యాభర్తలు ఆపరేషన్ చేసుకొని పిల్లల్ని కనకుండా దేశ ప్రజలే తమ పిల్లలకు భార్య భర్తలు ఇద్దరు కూడా తమ జీవితాలను దేశ ప్రజలకు అంకితం చేసినారు. భారతదేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీ తమ పూనుకుంటామని అన్నారు.

# సేంద్రీయ సాగుతో అధిక ఆదాయం సాధించాలి: డా. విజయ కుమారి

**తానూరు, మే 1 (జన సంఘర్షణ)**
తానూర్ మండల కేంద్రంలోని శుక్రవారం ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విద్యాలయం శాఖ శాస్త్రవేత్తలు, అధికారుల సహకారంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అండ్ హెడ్ డా. డా. ఆర్ విజయ కుమారి రసాయనాల వినియోగం తగ్గించి సేంద్రీయ పద్ధతులను పాటించి ప్రకృతినీ పరి రక్షించాలని, మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను పండించి అధిక ఆదాయాన్ని పొందాలని రైతులకు సూచించారు. ప్రొఫెసర్ డా. సుమాలిని తానూరు గ్రామంలో పండిస్తున్న మొక్కజొన్న, ప్రత్తి, సోయా, శనగ, కంది, జొన్న పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులను, వంగడాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, ఆత్మ డైరెక్టర్, మార్కెటింగ్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇల్లందులో ఘనంగా బానోత్ హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలు

**ఇల్లెందు ప్రతినిధి (జన సంఘర్షణ )**




ఇల్లందు నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి కార్యాలయం సందడిగా మారింది. మాజీ శాసనసభ్యురాలు, పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై హరిప్రియ నాయక్ గారిని సత్కరించి పూల బొకేలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి ఆమె చేసిన సేవలను స్మరించుకుంటూ, ప్రజలకు సంక్షేమ పాలన అందించిన నాయకురాలిగా ప్రశంసించారు. మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించి ఐదేళ్ల పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన హరిప్రియ నాయక్ గారు, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన నాయకురాలని పలువురు నేతలు కొనియాడారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండాలని, మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

అలాగే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులతో ఆమె ఉన్నత స్థానాలకు ఎదగాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా విభాగం, యువజన విభాగం, టౌన్ మరియు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక

శనివారం
02 మే 2026

# పొతంగల్ ఇసుక క్వారీలో అధికారులు మీలాకత్

- భారీగా అక్రమంగా తరలిపోతున్న ఇసుక
- ఇసుక నిర్వాహకులకు బంగారు బాతు గుడ్డుగా మారిన మంజీరా నది
- రెవెన్యూ, పోలీస్ శాఖలకు ముడుపులు
- నిబంధనలు తుంగలో తొక్కి.. అక్రమంగా త్రవ్వకాలు
- అధికార పార్టీ నేతల హస్తంతో...

పొత్తంగల్/మే 1/(జన సంఘర్షణ)

అన్నదాతలు తమ పంటలకు సాగునీరు అందక పొలాలు ఎడారుగా మారే పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ ప్రభుత్వానికి ఆదాయం కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఈ ఇసుక దందాలో అధికార పాటి చెందిన కొంతమంది నేతలు ఇసుక మాఫియాలో ఆరితేరి ఉన్న వ్యక్తులు ఈ అక్రమ దందా కొనసాగిస్తున్నారు. 2021 లో కామారెడ్డి జిల్లా మంజీరా నదిలో చెక్ డాం పేరిట ఇసుక క్వారీలు ఐదేళ్లపాటు విచ్చలవిడిగా కొనసాగించి కోట్లు దండుకున్నారు. ఇప్పుడు ఇదే మాఫియా పొతంగల్ మంజీరా నదిలో పడ్డారు. నెల రోజులుగా ఖనజ అభివృద్ధి సమస్త ఆధ్వర్యంలో పొతంగల్ మంజీరా నదిలో ఇసుక క్వారీ కొనసాగుతుంది. ఈ క్వారీలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు త్రవ్వకాలు, రవాణా కొనసాగాలి. మంజీరా నదిలో ఇసుక త్రవ్వకాలు జరుపకూడదని నిబంధనలు ఉన్నాయి. కానీ కొంతమంది రెవెన్యూ, పోలీస్ శాఖ, ఆర్టీవో శాఖ, ముడుపులు , అధికార పార్టీ నాయకులకు జేబులు పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇసుక దోపిడీ కొనసాగుతుంది. గురువారం రాత్రి 9 గంటలకు ఏడు టిప్పర్ల తో అక్రమంగా ఇసుక గ్రామస్తులు పట్టుకున్నారు. ఈ విషయంపై పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్యకు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో, నిబంధనలకు విరుద్ధంగా రాత్రిపూట ఇసుక తరలిపోతుంటే నిద్రపోతున్నారా అంటూ కోటగిరి ఎస్సై తో పాటు సిబ్బందిపై మండిపడ్డట్లు తెలుస్తుంది. ఇసుక రవాణాలో ఎవరైనా లాలూచీపడి డబ్బులు దండుకుంటే వారిపై కఠినంగా శిక్షిస్తామని సిపి వెల్లడించారు. స్థానిక పోలీసులు ఏ విషయాన్ని కూడా చేదించడం లేదు,



సిసిఎస్ పోలీసులే పిడిఎఫ్ బియ్యం, అక్రమ ధాన్యం రవణ, అక్రమ ఇసుక దందాలు, కల్తేకళ్ళు విషయంలో తీవ్రంగా స్పందిస్తున్నారు. స్థానిక పోలీసులు మాత్రం స్టేషన్ మాత్రమే పరిమితం అవుతున్నారు. సిసిఎస్ ఎస్ఐ మసన్ అలీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో ముమ్మరంగా దాడులు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉంటే బాన్సువాడ మొదలుకొని సాలూర వరకు మంజీరా నది పర్యాయక ప్రాంతాల్లో 50 వేల ఎకరాల భూమి సాగుతుంది. వీటిలో మంజీరా నదిలో బోర్లు వేసుకొని కొంతమంది వేసుకొని పంటలు పండించుకుంటున్నారు. మరి కొందరు ఎత్తిపోతల పథకాల కింద పంటలు సాగవుతున్నాయి. మరి కొన్ని చోట్ల మంచినీటి సౌకర్యం కోసం బోర్లు వేశారు. ప్రస్తుతం పొతంగల్ బ్రిడ్జి వద్దనే ఇసుక విచ్చలవిడిగా త్రవ్వేస్తున్నారు. దీనివల్ల మంజీరా నది పర్యాయక ప్రాంతంలో ఈ వానకాలం ఆశించిన రీతిలో వర్షాలు పడకుంటే రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారే పరిస్థితి నెలకొంది. ఇసుక క్వారీ ద్వారా రవాణా అవుతున్న ఇసుక నుంచి గ్రామ పంచాయతీలకు సీనర్జీ డబ్బులు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పొత్తంగల్ గ్రామపంచాయతీలో జమ కాలేదు. 50 శాతం వచ్చిన ఆదాయం నుంచి గ్రామపంచాయతీ ఖాతాలో నిధులు జమ కావాల్సి ఉంటుంది. కానీ దీని పట్ల కొంతమందికి సరైన అవగాహన లేకపోవడంతో ఒకవైపు ఖనిజా అభివృద్ధి సంస్థ, మరొకవైపు పాలకులు భావిస్తున్న నిధులు మింగేస్తూ ఆస్తులు రెట్టింపు చేసుకుంటున్నారు. రైతులు ఉద్యమం చేస్తేనే తప్ప పొతంగల్ ఇసుక క్వారీ ఆగే పరిస్థితి నెలకొంది. ముందు భవిష్యత్తు ఆలోచించి రైతులారా పార్టీలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉంటూ మీ పొట్టలను కోరుతున్న ఇసుక క్వారీ నీ అడ్డుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అన్నదాతలారా కదం తొక్కండి.. ఇసుక క్వారీ నడవకుండా అడ్డుకుంటేనే మీ భవిష్యత్తు లో వెలుగులు నిండుతాయి.. లేకుంటే చీకటి మయంగా భార్య పరిస్థితి నెలకొంది.

# విలేకరులపై ఇసుక మాఫియా, భూమాఫియా, మొరమాఫియా బెదిరింపులు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టింపు లేదు
- ప్రాణాలు పోతేనే స్పందిస్తారా?

పోతంగల్/మే 1/( జన సంఘర్షణ)



జర్నలిజం అంటేనే ఒక సామాజిక బాధ్యత. సమాజంలో చీకటి సామ్రాజ్యంలో కొనసాగుతున్న అవినీతి అక్రమాలను బయట పెడుతున్న కొంతమంది విలేకరులపై రుద్రూర్, వర్ని, కోటగిరి, పొతంగల్, బోధన్ మండలాలకు చెందిన మాఫియా బెదిరింపులకు పాల్పడుతుంది. మా గురించి వార్తలు రాస్తావా? ఈ సంగతి చూసుకుంటాం అంటూ హెచ్చరిస్తున్నారు. కొంతమంది విలేకరులపై అసభ్యంగా, బెదిరింపులకు పాల్పడిన ఆడియో, వీడియోలు ఉన్నప్పటికీ పోలీసులకు ఈ విషయంపై ఫిర్యాదు చేస్తే పోలీసులు అసలు స్పందించడం లేదు. మాఫియాకు ఇచ్చిన స్థానం, ప్రాణాలకు తెగించి వార్తలు రాసే విలేకరులకు కొంతమంది పోలీస్ బాసులు మాఫియా కి అండగా ఉంటూ విలేకరులపై దాడులకు దిగండి అంటూ ఆదేశాలు ఇస్తున్నట్లు సమాచారం. రాత్రి వేళలో పీకల వరకు మద్యం సేవించి ఇష్టం వచ్చినట్లు తిడుతుంటే, ఈ ఆధారంతో సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే అసలు ఎస్సైలు పట్టించుకోవడం లేదు. పగలు, రాత్రి మొరం, ఇసుక, మాఫియా కొనసాగిస్తున్న దందాలకు పోలీస్ బాసులు అండగా నిలవడంతో పాటు మాఫియాకు వ్యతిరేకంగా వార్తలు రాసిన విలేకరులపై దాడులకు దిగండి బెదిరింపులకు పాల్పడండి అంటూ కొంతమంది పోలీస్ బాసులు వారికి అండగా నిలుస్తున్నారు. ఇటీవల అక్బర్ నగర్ గ్రామానికి చెందిన విలేకరులకు సులేమాన్ ఫారం, కొండాపూర్, గ్రామాలకు చెందిన కొంతమంది రోడ్లపై తిరిగే చోట మోట నాయకులు ఇష్ట రాజ్యంగా అసభ్య పదజాలంతో విలేకరులను దూషిస్తున్నారు. పూర్తి ఆధారాలతో పోలీసులకు సమాచారం ఇస్తే ఫిర్యాదు చేస్తే అసలు పట్టించుకోవడం లేదు. కారణం మాఫియా చేస్తున్న దందాలను విలేకరులు బయటపెట్టడంతో కొంతమంది పోలీస్ బస్సులకు రావలసిన ఆదాయం గండిపడడంతో, పోలీస్ బాసులు మాఫియాతో విలేకరులకు రెచ్చగొడుతున్నారు. విలేకరులు అంటే ప్రజాప్రతినిధులకు నౌకారులమా,? పోలీసులకు బంటులమా? ప్రజాస్వామ్యంలో నాలుగోవ స్తంభంగా నిలిచిన జర్నలిజం వ్యవస్థను కొంతమంది పోలీస్ బాసులు తేలికగా తీసుకుంటూ విలేకరులపై దాడులకు ఉసుగల్పుతున్నారు. ఇటీవల అశోక్ కాంబ్లే అని దళిత విలేకరి వార్తలు రాస్తే కొంతమంది ఆయనను దూషించడం, మనస్థాపానికి గురి చేయడం నిరసిస్తూ కోటగిరిబిపొతంగల్ రహదారిపై బైఠాయించి తనను బెదిరిస్తున్న వారిపై పోలీస్ శాఖ కఠినమైన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. మండుటల్లో నడి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపే వరకు వచ్చిందంటే పోలీస్ శాఖ ఏం చేస్తుందని అర్థమవుతుంది. శేఖర్ అనే రిపోర్టర్ పై కొండాపూర్ గ్రామానికి చెందిన కొందరు అసభ్య పదజాలం తో పాటు, చంపుతామంటూ, సంగతి చూస్తామంటూ హెచ్చరించారు. ఈ విషయంపై తన వద్ద ఉన్న ఆధారాలతో సహా రుద్రూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు ఎస్సై ఆ విలేకరిని పై అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తులను పోలీస్ స్టేషన్కు పిలిపించి కనీసం మందలించకపోవడం పట్ల విలేకరులపై ఆ ఎస్ఐకి ఎంత ప్రేమ ఉందో తెలిసిపోతుంది. ఆయన అవినీతి అక్రమాలను త్వరలో ఆధారంతో సహా వెలుగులోకి తీసుకువస్తుంది. ఏకంగా అత్యున్నత న్యాయస్థానం విలేకరులను బెదిరించిన ప్రజా ప్రతినిధులు అయిన, అధికారులైన వారిపై కేసులు నమోదు చేసి, బాధిత రిపోర్టర్లకు ఆర్థిక సాయం అందజేయాలంటూ వ్యాఖ్యలు చేసిన విషయాలు మరిచిపోయి, పోలీస్ శాఖ లో పనిచేసే కొంతమంది పోలీస్ బాసులు వారికి వ్యతిరేకంగా వార్తల రాసిన విలేకరులపై ఇతరుల చేత దాడులు చేయించడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ విషయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన విలేకరులు కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రిని తోపాటు, డిజిపి కి ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు.

# రాత్రి నెంబర్ లేని లారీల్లో ధాన్యం అక్రమ రవాణా




- చెక్ పోస్ట్ వద్ద పట్టివేత... తెల్లవారేసరికి మాయం
- లారీల విడుదల్లో ఎవరి హస్తం ఉంది?

పొతంగల్/మే 1/(జన సంఘర్షణ)

మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి అక్కడ పండించిన ధాన్యం రాకుండా అడ్డుకట్ట వేయడానికి నిజామాబాద్ జిల్లా పొతంగల్ శివార్లో చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. ప్రతిరోజు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖకు చెందిన సిబ్బంది ఇక్కడ విధులు నిర్వహిస్తుంటారు. అక్రమంగా తెలంగాణ సరిహద్దులకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం వస్తే ఆ లారీలను అడ్డుకొని కేసు నమోదు చేయాల్సి ఉండగా. బుధవారం రాత్రి పోతంగల్ చెక్పోస్ట్ వద్ద మహారాష్ట్ర నుంచి నెంబర్ లేని లారీల్లో ధాన్యం తెలంగాణ సరిహద్దులోకి రావడంతో అధికారులు పట్టుకొని, ఉదయం వరకు ఉంచి మళ్ళీ ఆ లారీలను కనిపించకుండా మాయం చేశారు అధికారులు. ఇదండీ చెక్ పోస్ట్ లో జరుగుతున్న అవినీతికి నిదర్శనం. ఒకపక్క సిర్పూర్ లో కొనసాగుతున్న ఇసుక చెక్పోస్ట్ వద్ద పెద్ద ఎత్తున అక్రమాలకు అధికారులు చోటు కల్పిస్తున్నారు. రాత్రి వేళలో మహారాష్ట్రకు పెద్ద ఎత్తున ఇసుక తరలిపోతుంది . ఇది ఇలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ధాన్యముకు బోనస్ ప్రభుత్వం అందించడంతో ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, చతిస్గడ్ ప్రాంతాల నుంచి ధాన్యం తెలంగాణలోకి సరిహద్దుల ద్వారా అక్రమగా రవణ కొనసాగుతుంది. రాత్రి వేళలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు చేతులు తడిపి ధాన్యం పొతంగల్ చెక్పోస్ట్ ద్వారా నిజామాబాద్ జిల్లాకి ప్రవేశిస్తున్నాయి. బుధవారం రెండు లారీలను ధాన్యం నిజామాబాద్ జిల్లాలోని పొతంగల్ చెక్పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకొని . వాటిపై కేసులు నమోదు చేయాల్సిన అధికారులు చేతులు తడుపుకొని లారీలను వదిలి వేశారు.కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల్ సిర్పూర్ గ్రామం , అక్రమ ధాన్యం పొత్తంగల్ చెక్ పోస్ట్ పై తరలింపు ఒక లారీలో 500 బస్తాలు, వర్ని రైస్ మిల్ కు వెళ్తున్నాయని చెప్పడం ఇంకొక లారీ మహారాష్ట్ర నుంచి బోధన్ పెంట గ్రామానికి చెందిన రైతు పేరు చెప్పడం పొతంగల్ మండల్ ఏవో శంకర్, పోలీస్ సిబ్బంది రాత్రి 12 గంటల వరకు వచ్చి చెక్ పోస్ట్ పై ఉన్న కానిస్టేబుల్ పట్టుకొని పొద్దున వద్దులేయడం ఏమిటని ప్రజలు మండిపడుతున్నారు . పొతంగల్ చెక్పోస్ట్ అవినీతికి అడ్డగా మారింది.

# పొతంగల్ మండల్ టెన్త్ క్లాస్ టాపర్ గా వేదాశ్రీ

పోతంగల్ /మే 1/(జన సంఘర్షణ)

పోతంగల మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షల ఫలితాలు బుధవారం వెలుపడ్డాయి. ఫలితాలు నిజామాబాద్ జిల్లా పతంగుల మండల కేంద్రానికి చెందిన వేదశ్రీ మండలం టాపర్ గా నిలిచింది. మండలంలో మొత్తం నాలుగు జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు ఎంపీ యుపిఎస పాఠశాలలు ఉండగా పోతంగల్ జడ్.పి.హెచ్.ఎస్ తెలుగు మీడియం పాఠశాలకు చెందిన వేదశ్రీ 567 మార్కులు సాధించి మండల్ టాపర్గా నిలిచింది వీరికి ఎంఈఓ. శంకర్ కాంప్లెక్స్ , హెచ్ఎం సాయిలు అభినందించారు.



## పోతంగల్ పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు.567 సాధించిన వేదశ్రీ విద్యార్థులను గౌరవనీయులు మండల రెవెన్యూ అధికారి శ్రీ విష్ణు చే సన్మానం

పొతంగల్/మే 1/(జన సంఘర్షణ)




పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ పోతంగల్ పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను గౌరవనీయులు మండల రెవెన్యూ అధికారి శ్రీ విష్ణు సార్గారిచే, మండల విద్యాధికారి యల్ శంకర్ సార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిల్ అదేవిధంగా డిప్యూటీ ఎమ్మార్వో , గ్రామ సర్పంచ్ శ్రీమతి కల్లూరి సంధ్య , ఏ ఏ సి చైర్మన్ అనురాధచే విద్యార్థులను ఘనంగా సన్మానించుకోవటం జరిగింది .2026 10వ తరగతిలో పోతంగల్ పాఠశాల నుండి కుమారి వేదశ్రీ 567 మార్కులతో మండల టాపర్ గా నిలవడం జరిగింది జి రితీష్ 542 మార్కులతో ద్వితీయ స్థానంలో, ఫాజిబా 519 మార్కుల తో తృతీయ స్థానంలో నిలవడం జరిగినది.. ఈ మార్కులు సాధించేందుకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మార్వో గారు శుభాభివందనాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సూధం లక్ష్మణ్, సూధం శంకర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగయ్య సార్, పంచ రెడ్డి అనిల్, ఉపాధ్యాయులు నాగనాథ్ హనుమాన్లు, ఇతర గ్రామ పెద్దలు పాల్గొనటం జరిగింది.

## మే డే సందర్భంగా హంగార్గా ఫారం గ్రామంలో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది

హంగర్గా ఫారం/మే 1/( జన సంఘర్షణ)



పొతంగల మండల్ , హంగర్గా ఫారం గ్రామంలో, ఏఐటియుసి అండ్ సిపిఐ మండల్ కార్యదర్శి కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరణ జరిగింది డే141 మేడే పిలుపుమేరకు ఇక్కడ విచ్చేసిన కార్మిక కర్షక వర్గాల వారందరూ చికాగో కార్మికుల అమరవీరుల స్ఫూర్తితో మనం ఈ జెండా ఎగరడం జరుగుతుంది పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో అతి ముఖ్యమైన 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వ్యాపార వర్గాలకై పెట్టుబడిదారుల కు అనుకూలంగా నాలుగు లేబర్ కోర్టులను తెచ్చింది ఈ కోడ్ వల్ల కార్మికులకు 8 గంటల పనిని 12 గంటలకు పెంచాలని యోచనలో మోడీ ప్రభుత్వం చేస్తుంది కాబట్టి వాటిని తక్షణమే విరమించాలని ఈ మేడే ద్వారా ప్రభుత్వానికి హెచ్చరికలు పంపుతున్నాము. లేదంటే రానున్న రోజుల్లో దీన్ని ఉధృతం చేస్తామని కార్మికుల కర్షకుల బలోపేతనం చూపించగలమని తెలియజేస్తున్నాము. మా యొక్క డిమాండ్లు నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేస్తూ 29 కార్మిక చట్టాలను పునరుద్ధించాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటీ బోనస్ చట్టాలపై ఉన్న సీలింగ్లను ఎత్తివేయాలని, పిఎఫ్ నిధుల నుండి అదాన్ని తీసుకున్న 36 వేల కోట్లు డబ్బును వడ్డీతో సహా వసూలు చేయాలని లేదా క్రిమినల్ కేసులు పెట్టాలని, హమాలి ఆటో ట్రాన్స్పోర్ట్ అసంఘటిత కార్మికులకు సమగ్ర సమీక్ష బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సహజ మరణం కు రూ.5 లక్షలు ఇవ్వాలని, ప్రమాదవశాస్తూ ఏమైనా జరుగుతే 10 లక్షలు ఇవ్వాలని 60 సంవత్సరాలు నిండిన లేబర్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి 10000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కాంటాక్ట్ లేబర్ విధానాలను రద్దుచేసి పనిచేస్తున్న కార్మిక ఉద్యోగులందరికీ పర్మనెంట్ చేయాలని ఆర్టీసీని ప్రభుత్వంలో కలపాలని గ్యాస్ డిజైన్ పెట్రోల్ డీజిల్ ధరలను తక్షణమే తగ్గించి నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని కాంటాక్ట్ అట్ స్పోర్టింగ్ స్కీమ్ వర్కర్లకు నెలకు 26 వేల జీతం చెల్లించాలని ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని బ్యాంకుల విలీనాన్ని ఆపాలి గ్రామపంచాయతీ లో మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ నిధుల నుంచి నేరుగా 26 వేల జీతం చెల్లించాలని ఎన్హెచ్ఎఫ్ స్కీమ్ 2వ ఏఎన్ఎం లను వెంటనే పర్మినెంట్ చేయాలని ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలను కల్పించాలని రోజుకు 1000 రూపాయలు దిన కూలిగా చెల్లించాలని ఏఐటీయూసీ అండ్ సిపిఐ మేడే సందర్భంగా విన్నవించడం జరుగుతుంది తక్షణమే దీనికి ప్రభుత్వాలు స్పందించి డిమాండ్లను నెరవేర్చగలరని కోరుతున్నాము ఏఐటియుసి ఈ కార్యక్రమంలో అండ్ సిపిఐ మండల్ కార్యదర్శి కొట్టే ప్రసాద్, మనోహర్, మాలు, యాజస్ ఖాన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డుగూడెంలో ఆకతాయి మంటలు - రైతుల పంటలు బూడిద

ఇల్లందు ప్రతినిధి ( జన సంఘర్షణ)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం ఒడ్డుగూడెం గ్రామంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. గుర్తుతెలియని వ్యక్తి పెట్టిన మంటల కారణంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో పంటలు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన రైతు బానోతు మంగీలాల్ చెందిన రెండు ఎకరాల పంట పూర్తిగా కాలిపోయింది. ఎంతో కష్టపడి సాగుచేసిన పంట ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుని బూడిద కావడంతో ఆయనతో పాటు ఇతర రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ స్టేషన్కు ఫోన్ చేయడంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. లేకపోతే మరింత విస్తీర్ణంలో నష్టం జరిగేదని గ్రామస్తులు తెలిపారు.ఈ ఘటన గురించి తెలుసుకున్న ఒడ్డుగూడెం గ్రామ సర్పంచ్ బోడా కిషోర్ సంఘటన స్థలానికి చేరుకుని నష్టపోయిన రైతులను పరామర్శించారు. వారికి ధైర్యం చెబుతూ, ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఇల్లెందు శాసనసభ్యులు కోరమ్ కనకయ్య గారు కూడా సంఘటన స్థలానికి వచ్చి రైతులకు భరోసా ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ అగ్ని ప్రమాదానికి కారణమైన వ్యక్తి ఎవరో ఇంకా గుర్తించలేకపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఆకతాయి చర్యలకు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
శనివారం
02 మే 2026

## మక్తల్ లో రాష్ట్ర స్థాయి పశువుల కృత్రిమ గర్భధారణ శిక్షణ సంస్థ..

- అతి త్వరలో ఏర్పాటుకు మంత్రి వాకిటి శ్రీహరి చొరవ
- స్థల పరిశీలన చేసిన రెవెన్యూ అధికారులు





మక్తల్ పట్టణం మరో రాష్ట్రస్థాయి శిక్షణ కేంద్రానికి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది... ఇప్పటివరకు మక్తల్ లో ఒక చిన్నపాటి సంస్థ రావాలంటేనే ఎన్నో ఇబ్బందులు వచ్చేవి. కానీ స్థానికుడు , మక్తల్ పట్టణానికి చెందిన వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా ఎన్నికవడమే కాకుండా మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో... మక్తల్ రూపురేఖలే మారుతున్నాయి.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కేవలం అనంతపురంలో మాత్రమే పశువుల కృత్రిమ గర్భధారణ శిక్షణ సంస్థ ఉండేది. అయితే రాష్ట్రం విడిపోయిన తర్వాత అలాంటి శిక్షణా కేంద్రం తెలంగాణలో ఏర్పాటు కాలేదు. దీంతో పాడి పశుసంవర్ధక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి... రాష్ట్రస్థాయిలోని సంస్థను తన సొంత స్థలమైన మక్తల్ పట్టణానికి తీసుకువచ్చి... పశు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మారిన పాలమూరు జిల్లాను మరింతగా పశు సమృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ఇక్కడ శిక్షణ అందించేందుకుగాను ఏర్పాట్లు చేస్తున్నారు.అందులో భాగంగా మక్తల్ పట్టణంలో రాష్ట్ర స్థాయి పశువుల కృత్రిమ గర్భధారణ శిక్షణా సంస్థ కోసం అనువైన స్థలాన్ని రెవెన్యూ అధికారులు శుక్రవారం రోజు పరిశీలించారు. స్థల కేటాయింపు జరిగిన వెంటనే సంస్థను భూమి పూజ చేసి తొందరలోనే ఇక్కడ శిక్షణ ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారని నాయకులు చెప్పారు. స్థల పరిశీలన చేసిన వారిలో ఆర్ ఐ భూపాల్ రెడ్డి, సర్వేయర్ రాజన్న, జిపిఓ భగవంతు, ఆశప్ప, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, కల్లూరి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్, మే 1







మక్తల్ మున్సిపాలిటీ 7 వార్డులో సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ద్వారా కంప్యూటర్. కుట్టుమిషన్. బ్యూటీషియన్. మగ్గం వర్క్. వివిధ రంగాలలో శిక్షణ పొందుతున్న శిక్షణ తరగతులను శుక్రవారం రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పరిశీలించారు. శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరూ నిబద్ధతతో మనము నేర్చుకునే వృత్తిపైన మనసుపెట్టి చక్కగా నేర్చుకుంటే ఎంతో ఉపాధి లభిస్తుందని సూచించారు. ప్రతిరోజు నేర్చుకున్న కొత్త అంశంపై మనం ఇంటి దగ్గర వాటిని ప్రాక్టీస్ చేస్తే మరింత మెరుగైన శిక్షణ పొందిన వారవుతారని మంత్రి వారికి వివిధ సూచనలు చేశారు. మంత్రి వెంబడి బి కే ఆర్ ఫౌండేషన్ అధినేత G.బాల కృష్ణారెడ్డి, 7 వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నీల గౌడ్,మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు.తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

- మక్తల్ సీఐ రామ్ లాల్
- మంతన్ గోడ్ గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం





మక్తల్, మే 1

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మక్తల్ పోలీసులు మండలంలోని మంతన్ గోడ్ గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలకు లింగ వివక్షత నిర్మూలన, మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, పిల్లల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... మహిళలను ఎవరైనా వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రస్తుత సమాజంలో బాల్యవివాహాలు అరికట్టాలని ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే సంబంధిత లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇది బాలల భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య అని తెలిపారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతుందని చెప్పారు. చట్టపరంగా అమ్మాయిల వివాహ వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు అని స్పష్టం చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయస్సులో వివాహం చేయకుండా, వారి చదువు మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలను ప్రోత్సహించి ఉన్నత విద్యను అభ్యసించేలా చేయాలని, వారి ఆశయాలను గౌరవించాలని పేర్కొన్నారు. అలాగే వృద్ధ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలని, కుటుంబ విలువలను కాపాడాలని తెలిపారు.మహిళలపై వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా వంటి నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి పోలీస్ సహాయం పొందాలని సూచించారు.ఈ సందర్భంగా మహిళా భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన హెల్ప్లైన్ నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు.

షి టీమ్ నంబర్..8712670398.

- 100 / 112 -- అత్యవసర పోలీస్ సేవలు
- 1091 -- మహిళా హెల్ప్లైన్
- 181 -- మహిళల సహాయ కేంద్రం
- 1098 -- బాలల హెల్ప్లైన్

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేంద్ర గౌడ్, నాయకులు కృష్ణయ్య గౌడ్ గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

: ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్

- ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం.




శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ మే 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావే శాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకుని అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

తుర్కపల్లి ,మే 1

మే 10వ తేదీన నిర్వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సోమవారం 4 వ తేదీన కొలనుపాక జైన్ మందిరంలో నిర్వహించనున్న శిక్షణా తరగతులకు మండలంలోని ప్రతి కార్యకర్త తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు చాంద్ పాషా, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co